

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం

18 అక్టోబర్ 2025 పేజీలు : 08





సర్వేపల్లిలో 23 కుటుంబాలు

## టీడీపీలో చేరిక

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :**

సర్వేపల్లికి చెందిన 23 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. నెల్లూరు వేదాయపాళెం టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. పాత, కొత్త నాయకులు కలిసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పని చేస్తేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. టీడీపీలో చేరిన వారిలో నీటి సంఘం మాజీ అధ్యక్షులు యల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, పొనకా రఘురామి రెడ్డి,



యల్లసిరి విజయభాస్కర్ రెడ్డి, యల్లసిరి జగదీశ్ రెడ్డి, తురకా సుబ్బారావు, బొచ్చు ప్రసాద్, బొచ్చు రమణి, ఈగా వెంకటేశ్వర్లు, దేగా కొండయ్య, షేక్ మస్తాన్, టీడీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

### అందరం కలిసికట్టుగా దేశాన్ని, రాష్ట్రాన్ని

# అభివృద్ధి చేసుకోవాలి

- ఆంధ్రాలో గూగుల్ లక్ష 35 వేల కోట్లు పెట్టుబడులు పెడుతుంది
- గూగుల్ ఆంధ్రాకు రావడం చంద్రబాబు, లోకేష్‌లకు ఐటీలో ఉన్న అనుభవానికి నిదర్శనం
- గూగుల్ డేటా సెంటర్ విషయంలో ఎంత చెప్పినా తక్కువే
- గూగుల్ డేటా సెంటర్ ఏపీకి రావడంతో ప్రపంచం మొత్తం మనల్ని చూసి అసూయపడుతుంది
- అందరం కలిసికట్టుగా దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి
- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్. అబ్దుల్ అజీజ్

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**



నెల్లూరు నగరంలోని హారనాథపురంలో గల తన క్యాంపు కార్యాలయంలో ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ మన నవ్యాంధ్రప్రదేశ్‌కు రావటం అత్యంత సంతోషకరమని, అందరం కలిసికట్టుగా దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆయన తెలిపారు. గూగుల్ ఆంధ్రాకు వచ్చిందని గర్వపడాల్సింది పోయి.. వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. డేటా సెంటర్ ఆంధ్రప్రదేశ్‌కి రావటంతో ప్రపంచం మొత్తం మన రాష్ట్రాన్ని చూసి అసూయపడుతుందని తెలిపారు. అక్కడక్కడ వర్షానికి నీరు వచ్చి ఆగినా, వైసిపి నాయకులు దానిని టిడిపి తప్పిదమని చెప్పే పనిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. గూగుల్ డేటా సెంటర్ ఆంధ్రప్రదేశ్‌కు రావటం చంద్రబాబుకు, లోకేష్‌కు ఐటి రంగంలో ఉన్న అనుభవానికి నిదర్శనమన్నారు. దాదాపు కోటి ఇళ్లకు సరఫరా చేసే విద్యుత్తు గూగుల్ డేటా సెంటర్కు అవసరమని, ఆ విద్యుత్తు ఇచ్చేందుకు ఆంధ్ర రాష్ట్రం సిద్ధంగా ఉందన్నారు. ఆదానీ డేటా సెంటర్ వారు పోర్టుతో కలిపి 15 వేల కోట్లు మాత్రమే పెట్టుబడి పెట్టారని, గూగుల్ లక్ష 35 వేల కోట్లు పెట్టుబడి పెడుతుందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమలు -మిగతా 2లో

# నకిలీ మద్యంపై పోరాటమే !

**నకిలీ మద్యం కుంభకోణంలో ప్రధాన సూత్రధారులను కాపాడేందుకే ప్రయత్నం : కాకాణి పూజిత వెల్లడి**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**




నకిలీ మద్యంపై టీడీపీ ప్రభుత్వం ప్రధాన సూత్రధారులను కాపాడేందుకే వైసీపీ నాయకులపై ఇందులో ఇరికిస్తున్నారని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత ఆరోపించారు. నకిలీ మద్యంపై రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. శుక్రవారం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో నకిలీ మద్యంతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా.. కూటమి ప్రభుత్వం పట్టిపట్టనట్లు వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని మరిచి డైవర్షన్ పాలిటిక్స్‌కు పూనుకోవడం దారుణమన్నారు. నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితులు ప్రభుత్వానికి తెలిసినా.. మొక్కుబడిగా కొందరిపై కేసులు నమోదు చేసి సరిపెట్టుకుంటున్నారు. నకిలీ మద్యం కేసులో బయటపడిన టీడీపీ నేతలను పార్టీ నుండి సస్పెండ్ చేసి చంద్రబాబు చేతులు దులుపుకున్నారని వివరించారు. నకిలీ మద్యం -మిగతా 2లో



సమిష్టి కృషితోనే..

## వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

సమష్టి కృషితోనే వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన సాధ్యమని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో వెట్టి చాకిరి కార్మికుల నిర్మూలన కోసం ఏర్పడిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. గత సమావేశంలో వెట్టిచాకిరి నిర్మూలన కోసం తీసుకున్న చర్యలు, -మిగతా 2లో

కుష్టు వ్యాధి నిర్మూలనకు

## ప్రభుత్వం కట్టుబడి ఉంది

**కలెక్టర్ హిమాన్షు శుక్ల**



2లో

# సీపీఆర్‌పై అవగాహన.. ఓ జీవిత భరోసా



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ వారి ఉత్తర్వుల మేరకు సీపీఆర్ అవగాహన వారోత్సవాల కార్య క్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నెల్లూరులోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు, సిబ్బందికి సిపిఆర్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు డిజాస్టర్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్, ప్రముఖ న్యాయవాది దాసరి రాజేంద్రప్రసాద్ అవగాహన కల్పిస్తూ.. మన నిత్యజీవితం లో ఏదో ఒక సందర్భంలో మన సమీపంలో ఎవరైనా గుండె సంబంధిత సమస్య ఏర్పడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు మనం సీపీఆర్ గురించి అవగాహన కలిగి ఉండి ఆ వ్యక్తికి సీపీ ఆర్ చేయడం ద్వారా ఆ వ్యక్తి ప్రాణం పోసి పునర్జన్మను ప్రసాదించిన వారమవుతామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులు, యువత ఇలాంటి అవగాహన కలిగి ఉండటం ద్వారా ధైర్యంగా ముందుకు వచ్చి ఇలాంటి అపాయక రమైన సంఘటనలు ఏర్పడినప్పుడు వారి యొక్క ప్రాణాలను కాపాడిన వారవుతారని తెలిపారు. అనంతరం డిజాస్టర్ కోఆర్డినేటర్ సుందర్ రాజా విద్యార్థులకు, సిబ్బందికి డెమో ద్వారా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నవీద్ అక్తర్, నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ కోఆర్డినేటర్ శ్రవణ్, ఆయుష్ విభాగం వైద్యురాలు కోమలి తదితరులు పాల్గొన్నారు.




## అందరం కలిసికట్టుగా దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడులు పెడుతున్నాయంటే ప్రభుత్వంపై ఉండే నమ్మకమన్నారు. పరిశ్రమలు వస్తే వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. గూగుల్ డేటా సెంటర్తో వైజాగ్ సౌత్ ఈస్ట్ ఏషియా మొత్తానికి ఒక హబ్‌గా మారనుందన్నారు. డేటా సెంటర్ ఆంధ్రాకు రావటం వైసిపి నాయకుడు విమర్శలు చేసినంత సులభం కాదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భవిష్యత్తులో ఆంధ్ర రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వ ఉండబోతుందని, పెట్టుబడులు పెడితే సురక్షితంగా ఉంటుందని నమ్మి నిర్ధారించుకుని గూగుల్ పెట్టుబడులు పెడుతుందన్నారు. పక్క రాష్ట్రాలు ఇప్పటికే అభివృద్ధి చెంది ఉన్నాయని, మనం రాయితీలు ఇచ్చి పరిశ్రమలను ఆకర్షించాలన్నారు. గతంలో ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని లేదని ఎప్పటికో కడతారన్న భావన ఉండేదని చంద్రబాబు వచ్చాక ఆ భావన పోయిందని అన్నారు. గూగుల్ డేటా సెంటర్ విషయంలో రాజకీయ నాయకుల పిచ్చికూతలు ఎవరూ నమ్మవద్దని, చంద్రబాబు, లోకేష్‌ల జీవితంలో ఇది ఒక మైలురాయిలా నిలవబోతుందన్నారు. ఇప్పుడు హైటెక్ సిటీ గురించి ఎలా మాట్లాడుకుంటున్నారో భావితరాలు గూగుల్ గురించి మాట్లాడుకుంటాయన్నారు. గూగుల్ డేటా సెంటర్ విషయంలో ఎంత చెప్పినా తక్కువేనని ఆయన వివరించారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. కుష్టు వ్యాధి కేసులను గుర్తించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నవంబర్ 17 నుండి 30 వరకు 14 రోజుల పాటు నిర్వహిస్తున్నందున, ప్రచారాన్ని సమర్ధవంతంగా అమలు చేయడానికిగాను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమం ద్వారా కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు విస్తృత చర్యలు చేపట్టబడుతున్నాయన్నారు. ప్రతి గ్రామం, వార్డులో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తూ, అను మానిత కేసులను వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని ప్రజలను కోరారు. కుష్ఠు వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని, ప్రజలు భయపడవలసిన అవసరం లేదన్నారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక నాయకు లు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ కుష్ఠు రహిత జిల్లా సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుష్ఠువ్యాధి నిర్మూలన కార్యక్రమంనకు సంబంధించిన వాల్ పోస్టర్లులను డియంహెచ్ఓ సుజాత ఇతర అధికారులతో కలసి కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో డియంహెచ్ఓ సుజాత, జిల్లా టిబి నిర్మూలన అధికారి ఖాదర్ వలి, డిఈఓ బాలాజీ రావు, ఐసిడియస్ పిడి హేమా సుజన్, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన

(మొదటి పేజీ తరువాయి)

వెట్టిచాకిరి కార్మికులకు కల్పించాల్సిన ఉపాధి, పునరావాస కల్పనకు తీసుకున్న చర్యలను డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సిహెచ్ విజయ్‌కుమారరెడ్డి కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జిల్లాలో ఇటుకబట్టీలు, పరిశ్రమలు, వ్యాపార దుకాణాలు, రొయ్యలు, చేపల గుంటలు, రైసుమిల్లులు, హోటళ్ల మొదలైన ప్రదేశాల్లో కమిటీ సభ్యులు ఆకస్మిక తనిఖీలు చేసి వెట్టిచాకిరి బాధితులను గుర్తించాలని, వారికి మెరుగైన ఉపాధి, సంక్షేమం అందించేందుకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. కనీస వేతనం చెల్లించకపోవడమే కాకుండా శారీరక శ్రమను దోచుకోవడం, ఆర్థిక స్వేచ్ఛను హరించడం, బందీలుగా పనిచేయించడం వెట్టిచాకిరి కిందకు వస్తాయన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. వెట్టిచాకిరి బాధితులను గుర్తించడం తదుపరి తీసుకోవలసిన చర్యలు గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. వెట్టి చాకిరి కార్మికులను గుర్తించి




వారికి పునరావాసం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. చట్టప్రకారం సంబంధిత యాజమాన్యాలపై చర్యలుంటాయన్నారు. జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి వెట్టిచాకిరి నుంచి బాలలను, కార్మికులను విముక్తి చేసే మంచి కార్యక్రమంలో మానవతాదృక్పథంతో తమవంతు కృషి చేయాలని కోరారు. వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన బాలురకు ఒక సర్టిఫికెట్ అందించి పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వాలు తోడ్పాటు అందిస్తాయని, అనేక సంక్షేమ పథకాలు వున్నాయని వివరించారు. కార్యక్రమంలో సోషల్‌వెల్ఫేర్ డిడి శోభారాణి, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, డిఆర్‌డిఏ పిడి నాగరాజకుమారి, ఎల్డిఎం మణి శేఖర్, డిఈవో బాలాజీ రావు, ఐటిడిఏ పీఓ మల్లికార్జున్‌రెడ్డి, ఆత్మకూరు ఆర్డీవో పావని, ఎఎస్ఐ శ్రీహరి, కమిటీ సభ్యులు బషీర్, సుదర్శన్, దాసరి పోలయ్య, సత్యవతమ్మ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యంపై పోరాటమే !

(మొదటి పేజీ తరువాయి)

కేసును కూటమి నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆపాదించడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద కుంభకోణమైన నకిలీ మద్యం కేసును సిబిఐ విచారణ కోరకుండా, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని సిట్ అధికారులు చేత చేయించడంతోనే కేసును కూటమి ప్రభుత్వం పక్కదారి పట్టిస్తున్నట్లు ప్రజల్లో అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. లేని నకిలీ మద్యం స్కామ్‌పై సిట్ విచారణ జరుగుతున్నా, కూటమి ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఎందుకు అరికట్టలేకపోతుందని ప్రశ్నించారు. సిట్ విచారణ పేరుతో కేసులో సంబంధం లేని జోగి రమేష్‌పై కేసును ఆపాదించడం సరికాదని పేర్కొన్నారు. జోగి రమేష్ ఎటువంటి తప్పు చేయలేదని ప్రమాణం చేయడానికి సిద్ధపడినా, కూటమి నేతలు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతూ, తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. నకిలీ మద్యంపై వార్తలు రాసే మీడియాపై కూడా కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని ప్రధాన పాత్ర పోషించే మీడియాపై కూటమి ప్రభత్వపు చర్యలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఖండిస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డిపై అవాస్తవాలు ప్రచురించే తమ అనుకూల మీడియాను విడిచిపెట్టి, నిజానిజాలు నిగ్గు తేలుస్తూ, ప్రజలకు వాస్తవాలు తెలియజేసే సాక్షి లాంటి మీడియాపై కూటమి ప్రభుత్వం పక్షపాత ధోరణితో ప్రవర్తిస్తుందని తెలిపారు. నిజాలను బయటపెట్టే సాక్షి మీడియా కృషిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేసే తప్పులను ప్రశ్నించకుండా, ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారు. గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ బెల్టు షాపులు నిర్వహిస్తూ, రాష్ట్రం మొత్తం మద్యం ఏరులై పారుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఆదాయమే లక్ష్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు. రాష్ట్రంలో మహిళలు భయాందోళన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాలలో నకిలీ మద్యం తయారీ ఒక కుటీర పరిశ్రమగా తయారైందని వివరించారు. నకిలీ మద్యం మన రాష్ట్రంలో తయారయ్యి పక్క రాష్ట్రాలకు కూడా సరఫరా చేస్తుంటే, ప్రభుత్వం ఎందుకు నిరోధించడానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రతి మద్యం షాపులో నాలుగు మద్యం బాటిళ్లలో ఒక నకిలీ మద్యం బాటిల్ అమ్ముతుంటే, అధికారులు ఎందుకు గుర్తించి, ప్రజల ప్రాణాలను కాపాడలేకున్నారని జగన్మోహన్ రెడ్డి హయాంలో లిక్కర్ పాలసీలో మొత్తం ప్రభుత్వమే మద్యం షాపులను నడిపిందని చెప్పారు. ఎక్కడ ఎటువంటి బెల్టు షాపులు నిర్వహించకుండా నిరోధించారు. ప్రతి మద్యం బాటిల్ మీద క్యూఆర్ కోడ్ పొందుపరచడం ద్వారా నకిలీ మద్యం బారిన పడకుండా ప్రజలను రక్షించారు.. సెబ్‌ను ఏర్పాటు చేసి ఎక్కడ ఎటువంటి అవకతవకలు జరగకుండా నిత్యం తనిఖీలు చేయించారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలి.. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి ప్రజల సంక్షేమం గురించి పూర్తిగా విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయంతో పేదలకు వైద్య విద్యను దూరం




చేయడంతో పాటు, ప్రజల ఆరోగ్యాన్ని నకిలీ మద్యం ద్వారా క్షీణింపజేస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనంతా, కక్ష సాధింపు చర్యలు, ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం, దాడులు చేయించడంతో సరిపోయిందని, ఇకనైనా కూటమి ప్రభుత్వ పెద్దలు ప్రజల సంక్షేమం గురించి ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టడంతో పాటు, నకిలీ మద్యంపై సిబిఐ విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్నాం. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకునేంతవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. సమావేశంలో జిల్లా వైసిపి మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ సునంద, మొయిళ్ళ గౌరీ, తనుజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్‌పై దాడి హేయమైన చర్య : ఎమ్మార్పీఎస్






**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో మండలంలోని ఎమ్మార్పీఎస్ కమిటీ నాయకులు గ్రామ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సైదాపురం మండలంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, కమిటీ నాయకులు గ్రామ నాయకులు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. ముఖ్యంగా 07/10/2025 తారీకున భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి, లాయర్లు వాదనలు వినిపిస్తూ ఉండగా సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి కాళ్ళ షూ విసిరి దాడికి పాల్పడడం గమనార్థం. చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అన్గారికమైనది ఈ దాడి ప్రజాస్వామ్య స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నదని ఈ దాడి సమస్త భారతీయులకు దిగ్భ్రాంతికి గురి చేసిందని దళిత పీడిత వర్గాల ప్రజలను మనోవేదనకు గురిచేసిందని అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండిస్తూ దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని అందుకే అహంపూర్తంగా ఈ దాడికి తెగబడ్డారని ఈ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి అట్టి వారిపై శిక్షపడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తింపబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ జరిపించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై దళిత ఉద్యోగులపై జరుగుతున్న దాడులు పైన తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ తక్షణమే ఈ యొక్క విషయాన్ని పరిగణలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు, కోరుతూ సైదాపురం మండలంలోని గవర్నమెంట్ హాస్పటల్ సర్కిల్ నుండి పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణకు విన్నతి పత్రం అందజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం తాసిల్దార్ సుభద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సైదాపురం మండల కమిటీ నాయకులు మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షులు నక్కిన బోయిన గంగాధర్ మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి పొట్టేళ్ల భగవాన్ మండల ఎంఆర్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మేక రమేష్ మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు బూదనపల్లి నరసింహ, మండల ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు కర్లగుంట అంకారావు, వరికూటి బాలకృష్ణ మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి లేబాక వెంకటరమణయ్య, మండల ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి మల్లారపు ఏడుకొండలు, మండల ఎమ్మార్పీఎస్ సంయుక్త కార్యదర్శి వరికూటి రవీంద్ర, కార్యదర్శి పందల వెంకటేష్, కొమ్మల శ్రీను, సహాయ, కార్యదర్శి, పందల శ్రీకాంత్ పోలిపాటి ప్రభుదాస్, కార్య నిర్వాహకులు, మల్లారపు బాలకృష్ణ,కోశాధికారి కత్తి వేణు గోపాల్, మండలంలోని ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సభ్యులు ఇదితరులు పాల్గొన్నారు.

# వసంతోపు సెంటర్‌లో నిత్యం ట్రాఫిక్ జామ్‌లు

## ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలి : సీపీఎం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వసంతోపు సెంటర్‌లో నిత్యం ట్రాఫిక్ జామ్‌లు, అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ డిమాండ్ చేశారు. 20,21వ డివిజన్ సీపీఎం శాఖలు ఆధ్వర్యంలో వసంతోపు సెంటర్ దగ్గర జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. అనేక మంది భవన నిర్మాణ కార్మి కులు, ఆటో కార్మికులు,మధ్యతరగతి ప్రజలు, చిరు వ్యాపారులు, విద్యార్థులు నిత్యం ఈ ప్రాంతం నుండి ప్రయాణాలు సాగిస్తూ ఉన్నారని, వారు ట్రాఫిక్ సమస్య కారణంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సీపీఎం రూరల్ కమిటీ సభ్యులు పోతురాజు శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఈ ప్రాంత అవసరాలకు అనుగుణంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వనం తోపు సెంటర్ లో లేదని, ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు వేయాలని గతంలో అధికారులకు విజ్ఞప్తి చేసిన స్పందించలేదని, వెంటనే అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు వేయడంతోపాటు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలనీ, ట్రాఫిక్ ఎక్కువ ఉన్న సమయంలో ట్రాఫిక్ పోలీసులు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్.రఘురామయ్య, శాఖ కార్యదర్శులు ఎన్.రమణయ్య, సిహెచ్ రత్నం, అల్లూరు శ్రీనివాసులు, శాఖ సభ్యులు, ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే భూమిపై అవగాహన ఉండాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశ నుంచే నేలపై అవగాహన కలిగి ఉండాలని నెల్లూరు మట్టి పరిశీలన ల్యాబరేటరీ ఏడీఏ కన్నయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల భూమి ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్టి నమూనాలు సేకరణ, పరీక్షలు, ఎరువుల యాజమాన్యం, సూక్ష్మ, స్థూల పోషకాల గురించి విద్యార్థులకు దృ శ్వరూపంలో అవగాహన కల్పించారు. నేలతల్లిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఏడీఏ పీ.చెన్నారెడ్డి, జిల్లా వనరుల కేంద్రం ఏవో రామ్మోహన్, మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సీజేఐ గవాయ్‌పై దాడి హేయమైన చర్య : పందిటి అంబేద్కర్ మాదిగ




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పిస్ ఎంఎస్పీ మండల ఇన్చార్జీ గోచిపాతల ఆనంద్ రావు మాదిగ, వింజమూరులోని బంగ్లా సెంటర్ నుండి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై బూటు విసిరేసిన తోటి న్యాయవాధి పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అత్యున్నత న్యాయస్థానంలో పనిచేస్తున్న ఓ దళిత న్యాయమూర్తి పై ఇలాంటి ఘటన జరగడం హేమనియమైన చర్య అని వారు మండిపడ్డారు.గవాయి పై దాడి చేసిన రాకేష్ కిశోర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు భవిష్యత్‌లో మందకృష్ణ ఆదేశాలతో ఏ కార్యచరణ ఇచ్చిన సిద్దంగా ఉన్నామని వారు తెలిపారు అనంతరం స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మంద సుజాత మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లెల తిరుమలేష్ మాదిగ, మాజీ ఎంపీటీసీ రొడ్డా కొండయ్య, అంకి పెద్దయ్య, మొలబంటి సుధాకర్ మాదిగ, గంగపట్ల నాగరాజు మాదిగ, చెంచల రాకేష్ మాదిగ, వర్ల తిరుమలేష్ మాదిగ, మొలబంటి మాల్యాద్రి, గంగపట్ల పెంచలరావు మాదిగ, అంకి చిన స్యాముల్ మాదిగ, జి.మధు మాదిగ, ఎ.పెద సుబ్బరాయుడు, జి.ఏసు మాదిగ, ఆర్.ఇస్రాయల్ మాదిగ, ఎం రాఘవేంద్ర, జి.మాదవ, ఎం.రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయుకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీపీఆర్ పై పీఎంపీలు అవగాహన కలిగి ఉండాలి

## నారాయణ హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగాధిపతి డాక్టర్ స్కంద గోపాలకృష్ణ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సభ్యులకు సి.పి.ఆర్‌పై అవగాహన కల్పించిన నారాయణ వైద్యులు నారాయణ మెడికల్ కాలేజ్, హాస్పిటల్‌లో పీఎంపీ సభ్యులకు సీపీఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగాధిపతి డాక్టర్ స్కంద గోపాల కృష్ణ మాట్లాడుతూ.. అక్టోబర్ 13వ తేది నుండి 17వ తేది వరకు ప్రపంచ సీపీఆర్ అవగాహన వారంగా కార్యక్రమాలను జరుపుకుంటారని, ఇందులో భాగంగా గత నాలుగు రోజులుగా అనేక వర్గాల వారికి సీపీఆర్‌పై అవగాహన కల్పించడం జరిగిందని, ముఖ్యంగా నగర శివార్లలో మరియు గ్రామీణ ప్రాంతాలలో అత్యవసర పరిస్థితితులలో మొదటగా ప్రజలకు అందుబాటులో ఉండేది పీఎంపీ వైద్యులేనని, ఈ రోజు వారికి సీపీఆర్ ఎలా చేయాలి, అత్యవసర సమయంలో ఎటువంటి ప్రథమ చికిత్సలు అందించి ప్రాణాలు కాపాడాలి అనే అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ... సీపీఆర్ విధానంతో ఒకవ్యక్తి అకస్మాత్తుగా అపస్మారక స్థితిలోకి వెళితే వారికి ఎలా చెస్ట్ కంప్రెషన్స్ ఇవ్వాలి, అంబులెన్స్ సర్వీసెస్ ను ఎలా యాక్టివేట్ చేయాలి తద్వారా ప్రాణాపాయ పరిస్థితి నుంచి ఎలా రక్షించాలి అనే అంశాల గురించి డెమో చేసి చక్కటి అవగాహన కల్పించారని, అత్యవసర సమయంలో అందిచాల్సిన వైద్య సహాయం గురించి చక్కగా వివరించారని, ఈ కార్యక్రమంలో సుమారు 50కి మంది పైగా పీఎంపీ అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగిందని, సభ్యులకు ఎంతో వైద్య విజ్ఞానాన్ని అందించే ఇటువంటి కార్యక్రమం నిర్వహించినందుకు డాక్టర్ గోపాలకృష్ణకి, నారాయణ హాస్పిటల్ ఎజిఎం ఏసీ శేఖర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ ఎజీఎం ఏసీ శేఖర్ రెడ్డి, పీఎంపీ జిల్లా నాయకులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, నంద్యాల మాలిని, సభ్యులు పాల్గొన్నారు.

# ఆదాయం.. అవార్డులు.. మరి కార్మికులకు బోనస్ ఏది !

## కృష్ణపట్నం పోర్టు వర్కర్స్ యూనియన్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్‌కు మెరుగైన ఆదాయాలు తోపాటు వరుసగా అవార్డులు వస్తున్నాయని అయితే పనిచేస్తున్న కార్మికులకు దీపావళి బోనస్ మాత్రం చెల్లించకుండా అన్యాయం చేస్తున్నారని కృష్ణపట్నం పోర్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గోగుల శ్రీనివాసులు పోర్ట్ యాజమాన్యాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. శుక్రవారం సిఐటియు కృష్ణపట్నం క్లస్టర్ అధ్యక్షులు గడ్డం అంకయ్య తో కలిసి విలేకరులతో మాట్లాడారు. పోర్టు ఆదాయంలో ఉన్న నేపథ్యంలో 20శాతం బోనస్‌ను కార్మికులకు అందజేయాలని వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే బోనస్ ఇవ్వాల్సి ఉండగా ఈ సంవత్సరం ఇంకా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సిఐటియు పోరాట ఫలితంగానే బోనస్ కార్మికులకు వచ్చిందని గుర్తు చేశారు. పోర్ట్ యాజమాన్యం వెంటనే స్పందించి దీపావళి బోనస్ కార్మికులకు ఇవ్వాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గోగుల హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగూరు రమాదేవి జన్మదిన వేడుకలు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి జన్మదిన వేడుకలు నెల్లూరు నగర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. టిడిపి మహిళా కార్యకర్తలు ముఖ్య నేతలు ఆమె జన్మదినం సందర్భంగా ఆలయాలలో పూజా కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం రమాదేవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. గత ఎన్నికల్లో పొంగూరు నారాయణ గెలుపులో రమాదేవి కీలకంగా పాత్ర పోషించాలని మహిళా నేతలు తెలిపారు. ఆమె సహకారంతోనే మంత్రి పొంగూరు నారాయణ రాజకీయాల్లో రాణిస్తున్నారని వెల్లడించారు. పేదలంటే అభిమానం, కార్యకర్తలు అంటే అమితమైన గౌరవం కలిగిన రమాదేవి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మహిళా నేతలు ఆకాంక్షించారు. వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు ఇచ్చే ఆలోచన కూడా రమాదేవి గారిదేనని వారు వెల్లడించారు. అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో టెంకాయలను కొట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు.




## ప్రశాంతంగా కర్ర తుమ్మ చెట్ల వేలం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని ఎర్రబెల్లిపాలెం చెరువు పాతూరు చెరువులో ఉన్న కర్ర తుమ్మ చెట్లను కొట్టుకునేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు డి ఈ రమణారావు ఆధ్వర్యంలో శుక్రవారం వేలంపాట నిర్వహించారు. ముందుగా పాతూరు చెరువుకు నిర్వహించగా 12 మంది డిపాజిట్ చేశారు. అందులో జి.కోటేశ్వరరావు 1, 04000 కి పాటపాడి దక్కించుకున్నాడు. మధ్యాహ్నం ఎర్రబల్లి పాలెం చెరువుకు వేలం పాట నిర్వహించగా జి.మణికంఠ లక్ష 76వేల రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు. వీరు గరిష్టంగా ఏడు నెలల కాల వ్యవధిలో కర్ర తుమ్మ చెట్లు, చిల్ల కర్ర కొట్టుకునేందుకు అనుమతి పొందినారు. పాట పాడిన వారు అదే రోజు పాడుకున్న పాటలో 50శాతం చెల్లించాలి మిగతా సొమ్మును వారం రోజుల వ్యవధ లో చెల్లించాలని అధికారులు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో మహేంద్ర, శ్రీనివాసులు కార్యాలయపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలపై కమిషనర్ ఉక్కు పాదం



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో స్థానిక పొదలకూరు రోడ్డు ప్రాంతంలో రోడ్లను ఆక్రమించి నిర్మించిన ఇండ్లు, దుకాణాలను శుక్రవారం తొలగించారు. అదేవిధంగా స్థానిక రంగనాయకుల పేట పినాకిని పార్క్ వెళ్ళే మార్గంలో రోడ్డు విస్తరణలో భాగంగా నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది తొలగించారు. అనుమతులు లేని నిర్మాణాలను, డ్రైను కాలువలను, రోడ్లను ఆక్రమిస్తూ ఏర్పాటుచేసిన ఇండ్లు, దుకాణాలను తప్పనిసరిగా తొలగించి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు.

## నారాయణ హై స్కూల్ క్యాంపస్ సందర్శన



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శనివారం నారాయణ గ్రూప్ ఆఫ్ జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి నారాయణ పాఠశాలను పర్యవేక్షించారు. అనంతరం అన్ని పాఠశాలల తరగత గదులను పరిశీలించి విద్యార్థులతో ప్రేమపూర్వకంగా మాట్లాడడం జరిగింది. అనంతరం విద్యార్థినీ, విద్యార్థుల యొక్క మేధస్సు వారి భవిష్యత్తుపై కార్యచరణ విద్యా ప్రమాణాలు మెరుగుదల వాటి నిర్వహణపై క్షుణ్ణంగా, విశ్లేషణంగా విలువైన మాటలను అందించారు. వారి మాటల్లో సిబ్బందిలో ఒక నూతన ఉత్సాహాన్ని నింపింది. ప్రతి విద్యార్థి విజయం మా విద్యా సంస్థల యొక్క లక్ష్యం అని వారు తెలిపారు. ఉపాధ్యాయులకు నిర్దేశాలను పలు సూచనలు సలహాలను అలాగే విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ఎలా ఉండాలో వారికి బోధనా అంశాల గురించి కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణ గ్రూప్ ఆఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజం చరిత్రలో రైతు సమస్యలను మొదట ప్రస్తావించిన వ్యక్తి నెల్లూరు శ్రీరామమూర్తి : బీజేపీ నేత మిడతల రమేష్


నెల్లూరు శ్రీరామమూర్తి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** శత జయంతి ఉత్సవాల సందర్భంగా బీజేపీ నేత మిడతల రమేష్ నివాళులర్పిస్తూ శ్రీరామమూర్తి ఆశయాలను మేధావులందరూ కొనసాగించాలని ఒక ప్రకటన విడుదల చేశారు. రైతుల బాధలను పత్రిక ద్వారా ప్రభుత్వానికి తెలిపిన మొదటి ధీశాలి – నెల్లూరు శ్రీరామమూర్తి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రైతు సమస్యలను తెలిపే ఏకైక పత్రికగా జమీన్ రైతును నెల్లూరు శ్రీరామమూర్తి గుర్తింపు తెచ్చారు. నందమూరి తారక రామారావు రాజకీయ ప్రవేశం చేయనున్నారని రెండేళ్లకు ముందే 1980లో తమ పత్రికలో శ్రీరామమూర్తి తెలిపారు. జమీన్ రైతుకి మూలపురుషుడైన వెంకట్రామానాయుడు ఆశయాలను అనుసరిస్తూ వ్యవసాయ రంగానికి వెనుముక్కగా నిలిచారు. రైతే దేశానికి వెన్నుముకని లాల్ బహుదూర్ శాస్త్రి పేర్కొన్నారు. శాస్త్రి వ్యాఖ్యల స్ఫూర్తితో ఆంధ్రాలో రైతు బాధలను తెలుపుతూ ఆచార్య రంగాతో సమానంగా శ్రీరామమూర్తి నిలిచారు. ప్రభుత్వ తప్పిదాలను పత్రికా స్వేచ్ఛ ద్వారా ఎత్తిచూపుతూ జర్నలిజంలో మేలి రత్నంగా శ్రీరామ్మూర్తి నిలిచారని రమేష్ పేర్కొన్నారు.

## విద్యార్థి ఆచూకీ లభ్యం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్నంపల్లి గ్రామానికి చెందిన యగటీల వెంకటయోగేష్ బుధవారం మధ్యాహ్నం నుంచి అదృశ్యమైన విషయం విధితమే. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసు లు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో వెంకటయోగేష్ తాను తిరుపతిలో ఉన్నట్లు కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. వారు హుటాహుటిన అక్కడికెళ్లి ఉదయగిరి స్టేషన్కు తీసుకొచ్చి ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డికి విషయం తెలిపి ఇంటికి తీసుకెళ్లారు.

# కార్మికుల సేవలకు ప్రోత్సాహకాలు : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ 47వ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ సిబ్బంది, స్ట్రీట్ లైట్ సిబ్బందికి స్థానిక కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ దీపావళి పండుగ పురస్కరించుకుని కానుకలు అందజేశారు. స్థానిక కామాటివీధి కృష్ణ మందిరం కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్థానిక డివిజన్ కార్పొరేటర్ సూచనలతో డివిజన్ వ్యాప్తంగా క్రమం తప్పకుండా పారిశుద్ధ్య నిర్వహణ పనులను, వివిధ రకాల అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణకు విశేషంగా కృషి చేస్తున్న కార్మికుల సేవలను గుర్తించి ప్రోత్సాహకాలను అందజేయడం అభినందనీయమని కమిషనర్ కొనియాడారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను కమిషనర్ శాలువాతో సన్మానించి, బెడ్ షీట్, స్వీట్ బాక్స్, టపాకాయల బాక్సులను కానుకలుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ, నెల్లూరు నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పీ4లో భాగంగా సరుకులు పంపిణీ



**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టణంలో శుక్రవారం తుఫాన్ నగర్‌లో సంయుక్త సేవ సంస్థ కార్యాలయంలో ఆ సమస్య సభ్యుల సహకారంతో 23 బంగారు కుటుంబాలకు నిత్యవసర సరుకులు బియ్యం, కూరగాయలు, పంపిణీ చేశారు. అలాగే ప్రతి నెల పోస్ట్ ఆఫీస్ నందు వెయ్యి రూపాయలు నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి బిఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌ని వితరణ చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పేదలను ఆదుకునేందుకు పీ4అనే కార్యక్రమాన్ని పెట్టడం పేదలకు ఎంతో ఉపయోగకరమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకొని బిఫోర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. అలాగే ఈ పీ4 కార్యక్రమానికి సహకరించిన వారందరికీ కూడా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి పీ4లో భాగంగా ఎందరికో పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. అతిథులు మాట్లాడుతూ.. సంయుక్త సేవ సంస్థ ద్వారా గత 13 సంవత్సరాల నుండి చేస్తున్న సేవలను ప్రశంసించారు. సమస్త యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. 23 కుటుంబాలకు ఒకే రోజు సేవలు అందించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.సతీష్, జయచంద్ర నాయుడు, నరసింహారావు, సి.శారద, జి.సత్యానంద్ లను సమస్త ద్వారా ఘనంగా సన్మానించారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడికి ఎమ్మార్పీఎస్ నిరసన



**కావలి, మేజన్‌న్యూస్ :** మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం కావలి ఎమ్మార్పీఎస్ జస్టిస్ గవై మీద దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని ఇది రాజ్యాంగం మీద జరిగిన దాడిగా అలాగే దళితులు ఏ స్థాయిలో ఉన్న వారి మీద వివక్షపూరితమైన దాడులు ఇప్పటికీ జరుగుతున్నాయని ఈ దాడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్న సందర్భంగా మందకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ నిరసనను వ్యక్తం చేశారు. కావలి పట్టణ ఎమ్మార్పీఎస్ నాయకులు చేవూరు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించి, అనంతరం నాయకులు మాట్లాడుతూ.. దాడి చేసిన వ్యక్తి చేసి తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కావలి ఎమ్మార్వో శ్రవణ్ కుమార్‌కి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాతీయ ఎంఈఎఫ్ నాయకులు మందా వెంకటేశ్వర్లు మాదిగ, అక్కిలిగుంట ఏసు, రత్నం మాదిగ, నియోజకవర్గ ఎంఎస్పి అధ్యక్షులు కత్తి శివ మాదిగ, మనోహర్ మాదిగ, రామ్మోహన్ మాదిగ, ఆదిత్య మాదిగ, జాన్సన్ మాదిగ, శామ్యూల్, ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈకేవైసీ చేయించుకోకుంటే జాబ్ కార్డు రద్దు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని శ్రామికులు ఈకేవైసీ చేయించుకోకుంటే జాబ్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని ఉదయగిరి క్లస్టర్ ఏపీడీ మృదుల పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్సీ కాలనీలో జరుగుతున్న ఈకేవైసీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో 1,26,032 లక్షల మంది జాబ్ కార్డులు కలిగిన వారు ఉన్నారన్నారు. ఇప్పటివరకు 58,106 మంది జాబ్ కార్డులు కలిగిన శ్రామికులకు ఈకేవైసీ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈనెల 20వ తేదీ లోపు మిగిలిన జాబ్ కార్డుల శ్రామికులకు ఈకేవైసీ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ప్రతి శ్రామికుడు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీ రవి, క్షేత్ర సహాయకులు రమణ, ప్రసన్న, క్షేత్ర సహాయకులు సయ్యద్ సందానీ, బొజ్జా నరసింహారావు, బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలు రోడ్లపై లేకుండా తొలగించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక జయభారత్ ఆసుపత్రి ప్రాంతంలో శుక్రవారం పర్యటించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో వరద నీరు డ్రైన్ కాలువల ద్వారా సాఫీగా ప్రవహించేలా పూడికతీత పనులను చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని అన్ని డ్రైను కాలువలలో పూడికతీత పనులను క్రమం తప్పకుండా చేపట్టి నిర్దేశించిన సమయంలోపు సిల్ట్ వ్యర్థాలను రోడ్లపై నుంచి తొలగించాలని శానిటేషన్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగస్తులుపై దాడి హేయమైన చర్య



**కావలి, మేజన్‌న్యూస్ :** ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఆర్టీసీ ఎంప్లాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆర్టీసీ యూనియన్ గౌరవ అధ్యక్షులు దేవరకొండ శ్రీను తెలిపారు. అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్‌కి వినతిపత్రాన్ని అందించి అనంతరం వారు మాట్లాడుతూ.. బస్టాండ్ ఆవరణలో ఉద్యోగిపై దాడి చేయడం అది సరైన సాంస్కృతి కాదని అతనిపై చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్కే వినతిపత్రాన్ని అందించడం వెంటనే స్పందించిన డిపో మేనేజర్ రెండు రోజుల్లో తగు చర్యలు తీసుకుంటామని తెలిపారని గౌరవాధ్యక్షులు తెలిపారు. మరల డిపో ఆవరణలో కానీ మరి ఇంకా ఎక్కడైనా సరే ఆర్టీసీ ఉద్యోగులపై కార్మికులపై దాడులు అయితే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే దాడి జరిగిన సమయంలో ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ స్పందించి కేసు దర్యాప్తు చేయడం సంతోషమని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరికి సత్కారం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఏబీఎన్ సంస్థల అధినేత రెవరెండ్ పాస్టర్ పిఏబిసి డైరెక్టర్ జిడిడి దివాకర్ గృహానికి గురువారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రావడం జరిగింది. అనంతరం వారిని జీడిడి దివాకర్ ఘనంగా పూలమాలతో సత్కరించి అనంతరం కొద్దిసేపు రాజకీయ విషయాలు చర్చించుకున్నారు. రాజకీయాల్లో ఇంకా ఉన్నత స్థితికి ఎదగాలని ఇంటూరిని జిడిడి దివాకర్ మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## పిడుగుపాటుకు యువకుడు మృతి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం ఈదగాలి, శ్రీకాంత్ కాలనీ గ్రామంలో మెరుపు పిడుగు పాటుకు యువకుడు మస్తానయ్య (26) మృతి చెందాడు. వర్షం సమయంలో మెరుపు ఇంటిపై పడటంతో స్విచ్‌బోర్డులు, మొబైల్ దెబ్బతిన్నాయి. అతను మేలుకోకపోవడంతో భార్య భూల (23) పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెచ్చగొట్టే విధంగా పోస్టులు, వ్యాఖ్యలు చేస్తే

# చట్టపరమైన చర్యలు : జిల్లా ఎస్పీ

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** సోషల్ మీడియా వేదిక ద్వారా వ్యక్తులు లేదా వ్యవస్థల మధ్య విభేదాలు సృష్టించేలా పోస్టులు పెడితే బిఎన్ఎస్ 353(2)(3) సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని నెల్లూరు జిల్లా ఎస్పీ అజితా వెజెండ్ల వెల్లడించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాలతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ఫేక్ కంటెంట్ క్రియేట్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, తప్పుడు వార్తలు దుష్ప్రచారం చేసినా కూడా అది నేరమేనని అటువంటి పోస్టు పెట్టిన వారిని గుర్తించి పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. పోలీస్ శాఖను అపఖ్యాతిపరిచేలా సోషల్ మీడియాలో పోస్టు పెట్టే వారి పట్ల కట్నంగా వ్యవహరిస్తామని, వాస్తవాలను దాచి తప్పుడు సమాచారం లేదా అసత్యాలను దుష్ప్రచారం చేసే వ్యక్తుల అకౌంట్లు లేదా హ్యాండిల్స్‌పై చట్టపరమైన చర్యలు ఉంటాయని, సమాచారాన్ని పంపే ముందు నిజనిజాలు నిర్ధారించుకోవాలని లేకపోతే వారికి చిక్కులు తప్పవని తెలిపారు. సామాజిక మాధ్యమాలు నిర్మాణాత్మకమైన, నిజాయితీతో కూడిన సమాచార మార్పిడికి వేదికగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.



### ప్రజా శ్రేయస్సే ప్రధాన ధ్యేయం

బాణసంచా తయారీ కేంద్రాలు స్టోరేజ్, గోడౌన్స్, మందు గుండు సామాగ్రి విక్రయించే దుకాణాలను, పరిసర ప్రాంతాల భద్రతాపరమైన ప్రామాణికాలను పటిస్తున్నారా లేదా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ప్రజా శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా, ప్రజలందరికీ శాంతియుతంగా సురక్షితంగా దీపావళి పండుగ జరుపుకోవడానికి అనువైన వాతావరణం నెలకొల్పడం ఈ చర్య ముఖ్య ఉద్దేశమని ఎస్పీ వివరించారు. బాణసంచా వంటి పేలుడు పదార్థాలు ఇంట్లో నిలవంచ రాదని బహిరంగంగా ప్రదేశాల్లో మాత్రమే నిర్ణీత ప్రమాణాల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకొని విక్రయించుకోవాలి సూచించారు. ముందస్తు జాగ్రత్త చర్యల వల్ల ప్రమాదాలను నివారించగలమని ఉల్లంఘనల తీవ్రతను బట్టి జరిమానా, తాత్కాలిక లేదా శాశ్వత లైసెన్స్ రద్దు లేదా కారాగార శిక్ష వరకు విధించబడవచ్చని ఆమె తెలియజేశారు. టపాకాయలు ఇండియన్ స్టాండర్డ్స్ బ్యూరో లేదా సంబంధిత నియంత్రణ సంస్థల ద్వారా నిర్దేశించబడిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని, ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలని, అమ్మకం చేయబడే టపాకాయలు తేదీ గడువు దాటినవి కాకుండా నాణ్యత కలిగినవిగా ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా టపాకాయ తయారీదారులు, అమ్మకం దారులు, సరఫరాదారులు, నిలవదారులు పోలీసులతో సహకరించి, నియమాలు పాటించేలా సహాయ పడగలరని, అంతేకాకుండా జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రాయాలు, తయారీ, నిల్వల సమాచారాన్ని ఉంటే స్థానిక పోలీసులకు లేదా పోలీస్ డయల్ 112 ద్వారా పోలీసులకు తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.

# నెల్లూరులో ఘనంగా ఎస్ఆర్ ప్రైమ్ ఫెస్ట్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని టౌన్ హాలు, శుభం కన్వెన్షన్ హాల్‌లో ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమి గ్రూపుకు సంబంధించి ఎస్ఆర్ జూనియర్ కాలేజీ బాయ్స్, గర్ల్స్ క్యాంపస్‌కు సంబంధించి ప్రైమ్ ఫెస్ట్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీజీఎం గోవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా కష్టపడి చదవాలన్నారు. జనవరి నుంచి విరామం లేకుండా

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

చదివితేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చునన్నారు. ఎస్ఆర్ చైర్మన్ వరదారెడ్డి ఈ సంస్థను కేవలం 12 మందితో 1974లో స్థాపించారని నేడు 210 విద్యాసంస్థలు ఉన్నాయన్నారు. ఎస్ ఆర్ యూనివర్సిటీ దేశంలోనే టాప్ టెన్‌లో ఉందన్నారు. ఇక్కడ చదివే విద్యార్థులు గర్వంగా చెప్పుకునే విధంగా అత్యున్నత విద్యను అందిస్తున్నామన్నారు. నెల్లూరుకు వచ్చి విద్యార్థులతో ఇంట్రాక్ట్ కావడం ఎంతో ఆనందం కలిగించిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డాన్స్ పోటీలు వివిధ సాంస్కృతిక పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఎస్సార్ జూనియర్ కాలేజీ జోనల్ ఇంచార్జి శ్రీనివాసులు రెడ్డి, వాయిస్ కాలేజీ ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో ఎస్ఆర్ కళాశాల అత్యున్నత విద్యా ప్రమాణాలతో విద్యార్థులకు విద్యనందిస్తుందన్నారు. చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సీఈఓ సురేందర్ రెడ్డి, జిఎం రాజేంద్రప్రసాద్ సహాయ సహకారాలతో ఎస్ఆర్ గ్రూపు అత్యున్నత స్థాయికి చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్స్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**కోట, మేజర్‌న్యూస్ :** కోట మండలం విద్యానగర్‌లోని మేదరమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మకోరేటా బెంగుళూరు కంపనీ వారు బి.టెక్ ఆఖరి సంవత్సరం చదువుచు న్న ఎలక్ట్రికల్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు కంపనీ ప్రతినిది కౌషిక్ కళాశాలకు విచ్చేశారు.మొత్తం 120 మంది విద్యార్థులు ఈ ప్రాంగణ ఎంపకలలో పాల్గొనగా ఆప్టెన్ ఎక్సమర్ 17 షార్టలిస్ట్ విద్యార్థులకు టెక్నికల్ ఇంటర్వ్యూ ఆన్‌లైన్‌లో నిర్వహించగా వారిలో 8మంది విద్యార్థులు ఫైనల్‌గా ఎంపికయ్యారు. ప్రాంగణ ఎంపికయిన విద్యార్థులకు సావత్మారక వేతనం 3లక్షలు చెల్లిస్తారని కళాశాల డైరక్టర్ డా. వి.విజయ కుమార్ రెడ్డి తెలియజేస్తూ, ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రాంగణ ఎంపికల అభికారి డా.ఎన్. కిసొందర్, ఆచార్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు రావాలి : డీఈఓ

**గూడూరు, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు తీసుకురావాలని జిల్లా విద్యా శాఖాధికారి వెవిన్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల డీఈఓ తనిఖీ చేశారు. కెవిన్ కుమార్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. డీఈఓ 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి పబ్లిక్ ఎగ్జామ్స్ మీద దిశా నిర్దేశం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చి పదో తరగతి పరీక్ష ఫలితాలు 100 శాతం వచ్చేలా చేయాలని తెలియజేశారు. మధ్యాహ్నం భోజనంను పరిశీలించి సంతృప్తిని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్రబాబు ఎంఈఓ1 కాంచన ఎంఈఓ 2, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంబి.భారతి, బోధనా, బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

## గవాయిపై దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ ప్రదర్శన

**చిట్టమూరు మేజర్‌న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పకులు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో చిట్టమూరు మండల ఇంచార్జ్ కంటేపల్లి మస్తానయ్య ఆధ్వర్యంలో తహశిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ సిజెఐపై జరిగిన దాడి భారత రాజ్యాంగంపై దాడి అన్నారు. న్యాయమూర్తి దళితుడైనందువల్లే దాడులు జరిగాయన్న పలువురు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టి రిటైర్డ్ జడ్జి చేత విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆర్ఐ మధులతకు వినతిపత్రం సమర్పించారు.ప్రజలు, ప్రజాతంత్ర, లౌకికవాదులు తీవ్రంగా ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరవాక గ్రామఅధ్యక్షుడు మహేష్, జంగాలపల్లి కస్తూరయ్య, బాలకృష్ణ య్య, మణికంఠ, రామకృష్ణయ్య, పరశురామయ్య, మస్తానయ్య, పాల్గొన్నారు.

## ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేస్తే ఉపేక్షిస్తారా!

**గూడూరు, మేజర్‌న్యూస్ :** సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేస్తే నిందితుడిపై ఇప్పటికీ చర్యలు తీసుకో కుండా ఉపేక్షించడం జాతికే సిగ్గు చేటని ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రతినిధి సిసింద్రీ మాదిగ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఇంచార్జ్ వర్ల దేవదాసు మాదిగ, టౌన్ అధ్యక్షుడు రుద్రాక్షల సాయినాథ్ గూడూరు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ మునగపాటి కిరణ్ కుమార్ మాదిగ గూడూరు పట్టణ నాయకులు నవీన్ సాయి పెంచలయ్య గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి చంద్రబాబు

వాకాడు, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతని టిడిపి సీనియర్ నాయకుడు కొండారెడ్డి నంద గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం వాకాడు రైతు కేంద్రాలలో ఏవో దీప ఆధ్వర్యంలో రైతులకు యూరియా కార్డ్‌లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన రైతులకు యూరియా కార్డులు పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. ఈ యూరియా కార్డుల ద్వారా అర్హుడుగా ఉన్న ప్రతి రైతుకు మూడు విడతల దశలవారీగా యూరియా పంపిణీ కార్యక్రమం అందరికీ న్యాయం జరిగేలా చేశారన్నారు. యూరియాకార్డ్ ద్వారా సొసైటీ లో గాని, రైతు కేంద్రాల్లో గాని, డీలర్ ద్వారా గాని యూరియా తీసుకోవచ్చు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. చెప్పిన విధంగా సంవత్సరంలోపే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు రామలింగారెడ్డి, కృష్ణారెడ్డి, గ్రామ సహాయకులు దినేష్ దినేష్, వెంకటేశ్వర్లు, రైతులు ఉన్నారు.

## నియోజకవర్గంలో అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**గూడూరు, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గం పారిశ్రామికీకంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఉన్నతాధికారులు సంపూర్ణ సహాయ సహకారాలు అందివ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ని కార్యాలయం నందు కలసి నియోజకవర్గంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కోట మండలం వెంకన్నపాలెం గ్రామంలో గర్భకండ్రిగ భూసమస్యలను పరిష్కరించాలన్నారు. నియోజకవర్గంలో పలు పాఠశాలల భవనాలు శిద్ధిలావస్థలో ఉన్నాయని వాటి కి నిధులు మంజూరు చేయా లని కోరారు. నియోజకవర్గం లో పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు కేటాయించి నియోజక వర్గం అభివృద్ధికి సహకరించా లని కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పి సుబ్బారాయుడుని ఆయన కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలసి నియోజకవర్గంలోని శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి కనబరిచాలని కోరారు. నియోజక వర్గం పారిశ్రామికంగా దూసుకు పోతున్న సమయంలో అసాంఘిక శక్తులను కట్టడి చేయాలని కోరారు. దొంగతనాలు, సైన్ స్నాచింగ్, డ్రగ్స్, రౌడీయిజంను అరికట్టెల చర్యలు చేపట్టాలన్నారు. ఎంఎల్ఏ విజ్ఞప్తిపై జిల్లా ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# సోలార్ ప్లాంట్‌కు భూమి కేటాయించొద్దని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శకునాలపల్లి పంచాయతీ కుర్రపల్లి బీసీ కాలనీ సమీపంలో సోలార్ ప్లాంట్కు భూమి కేటాయించ వద్దని శుక్రవారం కాలనీ తహసీల్దారు ఎల్.రామ్మోహన్రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. కాలనీకి సమీపంలో ఉన్న 161, 162 సర్వే నెంబర్లలోని 9 ఎకరాల భూమిని ప్రధానమంత్రి కుసుం పథకంలో భాగంగా నెడ్క్యాప్‌కు కేటాయిస్తున్నారన్నారు. ఆ భూమిలో కొందరికి ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేసి ఉన్నారన్నారు. కాలనీలో ఇంకా చాలామంది ఇళ్ల స్థలాలు లేని పేదలు ఉండడంతోపాటు మూగ జీవాలు సంచరించేందుకు అందుబాటులో ఆ భూమి మాత్రమే ఉందన్నారు. ఆ భూమిని సోలార్ ప్లాంట్‌కు కేటాయిస్తే కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. సమ స్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి స్థల కేటాయిం పును విరమించుకోవాలన్నారు. స్పందించిన ఆయన ఉన్నతాధికారుల దృష్టికి సమస్య తీసుకెళ తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, సీపీఎంనాయకులు కాకు వెంకటయ్య, తిరుపతి, నాయబ్‌లు పాల్గొన్నారు.

# ఎంసీహెచ్ పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు అర్బన్, రూరల్ ప్రాజెక్టు పరిధిలోని శుక్రవారం నాడు 9వ డివిజన్ ఎంసీహెచ్ స్కూల్ నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వి.శకుంతల మాట్లాడుతూ.. బాలికలపై జరుగుతున్న హింస, లైంగిక దాడులు,బాల్య వివాహము, లింగ వివక్షతల గురించి వివరంగా వివరించడం జరిగింది. అలాగే 18 సంవత్సరాలు లోపు బాల బాలికల సంరక్షణ కోసం 2012 వ సంవత్సరంలో పోక్సో అనే ప్రత్యేక చట్టాన్ని భారత ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. 18 సంవత్సరాల లోపు బాల బాలికలు మానసికంగా శారీరకంగా ఇబ్బంది పెట్టిన వారిపై పోక్ సో చట్టం క్రింద శిక్షకు అర్హులు అవుతారని తెలియజేశారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ 100, ఉమెన్స్ హెల్ప్ లైన్ 181 ఆపదలో ఉన్నప్పుడు ఎవరైనా ఈ నెంబర్లకు ఫోన్ చేసి చెప్పాలని అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఆడపిల్లని పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే నినాదాలు గురించి వివరించడం జరిగింది. అనంతరం వారిచేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు కమలమ్మ, బాల బ్రహ్మాచారి, రేవతి, నాగేశ్వరి, జాఫర్ మహమ్మద్, ఆచార్య, అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు, బాల బాలికలు పాల్గొన్నారు.

# బిల్డర్ శివకుమార్ ఇబ్బందులు పెడుతున్నారు..

- కనీసం మౌలిక వసతులు కల్పించలేదు
- భవాని న్యూ టౌన్ వద్ద స్థానికుల ఆందోళన



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ధనలక్ష్మీపురం భవాని న్యూ టౌన్ వద్ద బిల్డర్ కనీస మౌలిక వసతులు కల్పించకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాతో వారు మాట్లాడుతూ.. 2021లో భవాని న్యూ టౌన్ పేరుతో ఈ ప్రాజెక్టు ప్రారంభించారని 2023లో పూర్తి చేయాలని కానీ బిల్డర్ శివకుమార్ ఇప్పటికి కూడా కనీస మౌలిక వసతులైన డ్రైనేజీ, మంచినీరు, కరెంటు ఇవి పూర్తి చేయకుండా తమను ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు. మొత్తం 43 విల్లాస్ కట్టారని డ్రైనేజీ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు పొంగి ప్రవహిస్తుందని, ఇక విద్యుత్ సరఫరాను కూడా పర్మినెంట్‌గా ఇవ్వలేదన్నారు. రాత్రిపూట ఇళ్లల్లోకి పాములు వస్తున్నాయని, మంచినీరు కూడా లేదని నివాసం ఉంటున్న ఫ్యామిలీలు అనేక కష్టాలు పడుతున్నాయన్నారు. మౌలిక వసతులు కల్పించాలని కోరితే ఇక్కడ నివాసం ఉంటున్న వెంకు రెడ్డి నివాసానికి విద్యుత్ తొలగించారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకురెడ్డి, కృష్ణాజీ, రాజేంద్ర, మాధవ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నిరసన



**కలువాయి, మేజర్‌న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు కలువాయి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయం చేరుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ 7న సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి బిఆర్ గవాయిపై బూటు విసిరిన రాకేష్ కిషోర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. నేటికి అతనిపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఎవరి హస్తము ఉందో తెలియటం లేదని అతన్ని తక్షణమే అరెస్టు చేయాలని తహసీల్దార్ ఎన్.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. దళితుల పక్షాన ప్రభుత్వాలు నిలబడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నియోజకవర్గం ఇన్‌చార్జ్ చింతకుంట అంకయ్య మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా కార్యదర్శి సీహెచ్ నరసయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు దండు భార్గవ్, మంగళ రాజకుమార్, దండు ప్రసాద్, పుల్లె రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులకు హోమియోపతితో చెక్

- హోమియోవైద్యులు డాక్టర్ కరుణాకర్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** వర్షాలు కురుస్తున్నాయి వాతావరణమంతా చల్లబడింది. ఈ వాతావరణంలో జ్వరాలు ఏక్కువగా ప్రభలె అవకాశముంది. కనుక ఇలాంటి సీజనల్ వ్యాధులు రాకుండా నిరోదించె శక్తి హెూమియోపతికి ఉందని డా కరుణాకర్ తెలిపార.ు ఈ రోజు ఇనమడుగులోని హైస్కూలు, జూనియర్ కాలేజి నందు సీజనల్ వ్యాధుల గురించి వివరిస్తు రాకుండా హెూమియోమందును ప్రివెంటివ్‌గా అందరికి పంచారు. అలానె సిపిఆర్ గురించి కూడా అవగాహన కల్పించారు అందరి చేత సిపిఆర్ ప్రతిజ్ఞ చేపించారు. ఆ తరువాత కోవూరులోని కమ్యునిటి హాస్పిటల్ నందు జరిగిన సిపిఆర్ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. హాస్పిటల్ నందు సిపిఆర్ క్విజ్ ప్రోగ్రాము నిరహించి గెలిచినవారికి పెన్‌లు బహుమతిగా ఇవ్వడం జరిగింది. 13 నుండి 17 వరకు సిపిఆర్ అవగాహనా కార్యక్రమాలను చక్కగా నిర్వహించి ఏంతోమందిని చైతన్యవంతం చెయ్యడం చాల సంతోషంగా ఉందని డాక్టర్ వి.కరుణాకర్ తెలిపారు.

# బాల్య వివాహాలపై అవగాహనా సదస్సు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలు ను అరికట్టెందుకు ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. అందులో భాగంగా ఊటుకూరులోని హైస్కూల్ ప్రాంగణంలో కిషోర బాలికలకు బాల్య వివాహాలపై, అవగాహన సదస్సును నిర్వహించారు. బాల్య వివాహాలు చేసుకోవడం వలన కలిగే అనార్ధాలు గురించి వివరించారు. యుక్త వయసులో వచ్చే అనారోగ్య సమస్యలు,గురించి కిషోర్ బాలికలకు అంగన్వాడీ సూపర్వైజర్ షకీలా వివరించారు.తీవ్రమైన అనారోగ్య సమస్యలను అధిగమించుకోవడంలో సరైన ఆలోచన ధోరణి ఉండదని, తద్వారా సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలియజేశారు. యుక్త వయసులో పెళ్లి చేసుకోవడం వలన గర్భం దాల్చిన సమయంలో మరణాలు, వైఖల్యాలు సంభవిస్తాయని తెలిపేరు. అమ్మాయిలకు విద్యా, ఆర్థిక వృద్ధి కుంటుబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాల్యాద్రి, ధనలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొండయ్య, అంగన్వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి, సుభరత్తమ్మ,రాధా, సుజాత, చెన్నమ్మ, ఆశా కార్యకర్త అమ్ములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శని త్రయోదశి ప్రదోష పూజలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని రాయలచెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న ఛాయామార్తాండ శనీశ్వరాలయంలో శనివారం శని త్రయోదశి సాయంత్రం నాలుగు గంటలకు ఆరంభమవుతుందని ఆలయ ధర్మాధి కారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ తెలిపారు. ఆయన మాట్లాడుతూ శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి తైలాభిషేకం శివునికి ప్రదోష పూజలు శాంతిహెూమాలు అత్యంత ప్రీతి కరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యంశర్మ శాస్త్రృత్తంగా శనినివారణ, శాంతి హెూమం, గణపతి హెూమం, నవగ్రహ శాంతి నివారణ హెూమం చేస్తామన్నారు.శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హెూమం, నవగ్రహ దోష నివారణ హెూమం, గణపతి హెూమం, చండీ హెూమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు.

### 2029 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు

# కృషి చేద్దాం : కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని నిరక్షరాస్యులైన వయోజనులను గుర్తించి, వారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వర్తించి, 2029 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు కృషి చేయాలని కమిషనర్ వైఓ నందన్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర (న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం) కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ కాన్ఫరెన్స్ హాల్ విభాగంలో స్వయం సహాయక బృందాలతో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్దేశాల మేరకు 'అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ' అమలులో భాగంగా అక్షర ఆంధ్ర అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమం అమలులో భాగంగా నగర వ్యాప్తంగా నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వయోజన విద్య అందించాల్సిన వ్యక్తుల వివరాలను సేకరించాలని సూచించారు. మెప్మా విభాగం నుంచి ఉపాధ్యాయులను ఎంపిక చేయడంతోపాటు, పి4 కార్యక్రమం అమలులో భాగంగా మార్గదర్శకులుగా మారిన ప్రజల నుంచి స్వచ్ఛందంగా బోధన అందించే వ్యవస్థను రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుర్తించిన ప్రజలందరికీ వయోజన విద్యకు అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అవసరమైన ఉల్లాస్ మొబైల్ యాప్, దీక్ష పోర్టల్ తదితర అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని తెలిపారు. నెలవారీ సమీక్ష సమావేశాలను అధికారులు అందరితో నిర్వహించి పురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించేలా అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సమీక్షా సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, అడల్ట్ ఎడ్యుకేషన్ నోడల్ ఆఫీసర్ మస్తాన్‌రెడ్డి, మెప్మా ఏఓ సుధాకర్, సూపర్వైజర్లు రాజశేఖర్, కృష్ణ కిషోర్, స్వయం సహాయక బృందాల సభ్యులు, మెప్మా ఆర్‌పిలు పాల్గొన్నారు.

## పవిత్రోత్సవాలలో భాగంగా యాగశాల పూజ





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం నందు అక్టోబరు 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ పవిత్రోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం అవప్రద యాగశాల పూజ, స్థండిల మండలేశ్వర పూజ, వ్రత సమర్పణం, తృతీయ కాల పవిత్ర సమర్పణం, విశేష హోమద్రవ్యం, మహా పూర్ణాహుతి, మహా దీపారాధన, కలశ ప్రాకారోత్సవం, స్థపన కలశాభిషేకం, పవిత్ర అలంకార దర్శనం, దీపారాధన, ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించడం జరిగిందని సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి తెలిపారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలో జడ్పీ బాలికల ప్రతిభ

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 10 నుంచి 15వతేదీ వరకు ఈస్ట్ గోదావరి జిల్లా రాజమండ్రిలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో పొదలకూరు డీఎన్ఆర్ బాలికలు, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించి ప్రతిభ చూపినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.శైలజ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో వారు మాట్లాడుతూ.. 28 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా బాక్సింగ్లో నెల్లూరు జిల్లాకు గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందన్నారు. అకాడమీ పిల్లలకు ధీటుగా సర్కారు బడిలో జరిగిన బాలికలు ప్రతిభ కనపరిచారన్నారు. తమ పాఠశాలకు చెందిన బి.రూప, కె.లీల, ఎన్.స్వప్నప్రియ, ఎస్వీఎస్.నిఖిత, ఎం.పావని, ఆర్.జయశ్రీలు సిల్వర్, బ్రాంజ్ మెడల్ సాధించారన్నారు. వీరిని పాఠశాల దాతలు దేవరం రఘురామిరెడ్డి, అమర్నాథ్రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయురాలు దేవికలు అభినందించారు.



## పాఠశాలలో ఉచిత రక్తపరీక్షలు




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శుక్రవారం వెంగళరావు నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర ఆవాస పాఠశాలలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత గ్రూపు నిర్ధారణ, హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఆర్డీఓ ఎం.సన్నీ వంశీకృష్ణ ఆదేశం మేరకు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.శ్యాం సుధాకర్ ఆధ్వర్యంలో 140 మంది విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ, రక్తంలో హీమోగ్లోబిన్ శాతం పరీక్షలు నిర్వహించారు. వీరిలో ముగ్గురు విద్యార్థులకు హీమోగ్లోబిన్ శాతం కనీసం కంటే తక్కువ ఉండడంతో, వారికి తదుపరి వైద్య పరీక్షలు నిర్వహించి, చికిత్స, మందులు అందజేస్తామని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

### ఆసియా కప్ బేస్ బాల్ టోర్నమెంటుకు

## సెలెక్ట్ అయిన కడిమి హరిత



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** చైనా దేశంలోని గ్వాలిలో 9అక్టోబర్ 26 నుండి నవంబర్ 2 వరకు జరిగే ఆసియా కప్ బేస్ బాల్ టోర్నమెంట్లో పాల్గొనే అవకాశం ఇండియా టీం తరపున సెలెక్ట్ అయిన క్రీడాకారిణి మన చేనేత పద్మశాలి ముద్దుబిడ్డ నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండలం, కసుమూరు కాలనీకి చెందిన కడిమి నరేంద్ర రెండో కుమార్తె కడిమి హర్షిత. సెప్టెంబర్ 16, 17వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్లోని నెల్లూరులో జరిగిన ఆసియా కప్ మహిళ బేస్ బాల్ ఎంపికలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి ఇండియా టీంకు ఎంపికయ్యారు. కడిమి హర్షిత ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. చైనాలో జరిగే ఆసియా కప్ లో మన పద్మశాలి బాలిక ఇండియాకు గోల్డ్ మెడల్ తీసుకురావాలని ప్రపంచంలో ఉండే పద్మశాలీలందరూ కోరుకుంటూ ఆ చిన్నారిని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జిల్లా పద్మశాలి అధ్యక్షులు బుధవరపు బాలాజీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోమ గోపాల్‌లు ఆశీర్వదించారు.

## నేడు గంధమహోత్సవం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని కోన కాలువ సమీపంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ మహబూబ్ సుభానీ గంధమహోత్సవం శనివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకలు శుక్రవారం పేర్కొన్నారు. హక్కుదారుల ఇంటి నుంచి గంధం ఫకీరు జరుబులు, బాణసంచా పేలుళ్లు, విద్యుత్ దీపాల నడుమ పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా దర్గాకు చేర్చడం జరుగుతుందన్నారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం భక్తులకు గంధాన్ని పంచిపెట్టడం జరుగుతుందన్నారు. భక్తుల సౌకర్యార్థం దర్గా ఆవరణలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున హిందూ, ముస్లిం భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు.

## మున్వర్‌ని పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 42వ డివిజన్‌లో ఇటీ వల గాయపడి చికిత్స తీసుకొని కోలుకుంటున్న వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మున్వర్ అల్లుడు నివాసానికి వెళ్లి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మున్వర్‌తో మాట్లాడి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని చంద్రశేఖర్ రెడ్డి సూచించారు.

## భారత క్రికెటర్‌తో మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వాసి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** భారత దేశం గర్వించదగ్గ క్రికెట్ స్టార్ ఆసియా కప్ లో పాకిస్తాన్ ను చీల్చి చెండాడిన భారతదేశ యువ కిశోరం తిలక్ వర్మతో గిరిజన విద్యా చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పులి చెంచయ్య కుమారుడు పులి నాగ సులక్షణ్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. వీరిద్దరూ మిత్రులు కావడం గమనార్హం.